ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
సోమవారం | 14 జులై, 2025 | పేజీలు :06

## బిసిల 'కృతజ్ఞత సభకు' తరలిరావాలి




# జోరుగా ప్రైవేటు స్కూళ్ల పుస్తకాల దందాలు

**నిద్ర మత్తులో జగిత్యాల విద్యాశాఖ అధికారులు**

**ప్రైవేటు స్కూళ్ళు పుస్తకాల అమ్మకంపై వివరణ కోరిన రిపోర్టర్ దరఖాస్తు ఇవ్వాలటా....!**

**ప్రజాపక్షం/జగిత్యాల రూరల్ :** జగిత్యాల జిల్లాలో కొన్ని ప్రైవేటు విద్యాసంస్థలను వ్యాపార సంస్థలు బుక్ సెల్లార్లుగా మార్చి పుస్తకాలు, నోట్‌బుక్స్ స్కూల్ పక్కన కొంత దూరంలో షాపులను స్కూల్ యాజమాన్యాలు ఏర్పాటు చేసి అమ్ముతున్నారు. తమ వద్దే కొనాలని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తు యాజమాన్యాలు విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్నారు. జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారుల అటు వైపు కన్నెత్తి చూడడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లాలో ఎక్కువ ప్రైవేట్ పాఠశాలలు విద్యాశాఖ నియమ నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్నారని ఆరోపణలు ఉన్న జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారులలో చలనం లేకపోవడంతో జిల్లా విద్యాశాఖ ఆధికారుల నిర్లక్ష్యానికి ఖరీదు ఎంతా అని పలువురు విమర్శిస్తున్నారు. నిద్ర మత్తులో జగిత్యాల విద్యాశాఖ అధికారులు : జగిత్యాల జిల్లాలో ప్రైవేటు స్కూళ్ల పుస్తకాల వ్యాపారం జోరుగా సాగుతుంది. వారు చెప్పిన రేటుకే పుస్తకాలు కొనాలి, ఇష్టారీతిగా ఫీజుల పెంచుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యాశాఖ అధికారులు పిర్యాదు చేస్తే తమ పిల్లలను అశ్రద్ధ చేస్తారని భయంతో ఏమి చేయలేక ఫీజులు చెల్లిస్తున్నామని పలువురు తల్లిదండ్రులు చెప్తన్నారు. పుస్తకాలు కొన్నవారికి బిల్స్ ఇవ్వడం లేదు. స్కూలుకు సంబధం లేకుండా అమ్మే షాపులలో స్కూలు పిల్లల లిస్ట్ పెట్టుకొని మరి పుస్తకాలు ఇస్తున్నారు అని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇకనైనా జగిత్యాల జిల్లా కలెక్టర్ జిల్లా విద్యాశాఖ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోని విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటున్న ప్రైవేటు స్కూళ్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యావంతులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

**జగిత్యాల జిల్లా విద్యాశాఖ అధికారుల నిర్లక్షం :** జగిత్యాల విద్యాధికారి రాములు జగిత్యాల ప్రజాపక్షం రిపోర్టర్ పద్మనాయక కల్యాణ మండపం ఎదురుగా ఉన్న స్కూల్ పుస్తకాలను పక్కనే ఎడిఎంఎస్ ఎలెక్ట్రిక్ టూ వీలర్ షో రూంలో స్కూల్ పేరుతో ఉన్న పుస్తకాలు, క్యారీ బ్యాగ్స్ బహిరంగంగా అమ్ముతూన్నారు, గొల్లపెల్లి రోడ్డులో ఉన్న ఓ ప్రైవేటు స్కూలు పుస్తకాలు వేరే చోట షాప్ పెట్టి అమ్ముతున్నారు అని వివరణ కోరగా నో ప్రాఫిట్ సేల్ తో అమ్ముతున్నారు అని విద్యాధికారి రాములు తెలుపగా మూడవ తరగతి పుస్తకాలకు 5 వేలు, పై తరగతులకు 7 వేల రూపాయలు నో ప్రాఫిట్ సేల్ , బిల్లులు ఇవ్వకాపోవడం నో ప్రాఫిట్ సేల్ అవుతుందా అని విద్యాధికారి రాములు ప్రజాపక్షం రిపోర్టర్ ప్రశ్నించగా మీరు వచ్చి దరఖాస్తు ఇవ్వండి చర్యలు తీసుకుంటామని అని రిపోర్టర్ ని అనడం ఒక రిపోర్టర్ వచ్చి పిర్యాదు చేస్తారా అధికారుల నిర్లక్షం జిల్లాలో ప్రైవేటు స్కూళ్లలో పుస్తకాల అమ్మకం, ఫీజుల నియంత్రణ, స్కూల్ అనుమతులు, పాఠశాలలు నిబంధనలు అమలు తనిఖీలు చేపట్టకపోవడం. ప్రైవేటు స్కూళ్లలో పుస్తకాల అమ్మకం అని పలుమార్లు పత్రికలలో వార్తలు వచ్చిన చలనం లేకుండా ఉన్న జగిత్యాల విద్యాశాఖ అధికారులు పూర్తిగా విఫలమయ్యారు పలువురు ఆరోపణలు చేస్తున్నారు.




# ప్రమాదకరంగా మారిన దర్పల్లి ప్రధాన రోడ్డు

**చిన్నవర్షాలకు చిత్తడిగా రోడ్లు**

**గుంతల రోడ్డు దాటాలంటే వాహనదారులకు అవస్థలు**

**సంబంధిత అధికారులు నిర్లక్ష్యం**

**ప్రజాపక్షం/నిజామాబాద్ ప్రతినిధి:** అది నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే మూడు మండలాలకు వెళ్లే ప్రధాన రహదారి. చిన్నవర్షాలకు చిత్తడిగా మారడంతో రోడ్డు గుండా ప్రయాణించాలంటే వాహనదారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. పెద్దమ్మ ఆలయం దగ్గరలో పెట్రోల్ బంక్ ముందు శ్రీకృష్ణ ఇంటేరియల్ వద్ద గుంతలమయంగా మారటంతో ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. నీరు నిలవటంతో ఎక్కడ గుంత ఉందో తెలియక ఏ వైపు నుంచి వెళ్లాలో అర్థం కాక ప్రయాణం ప్రమాదంగా మారింది. ధర్పల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారులు పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా మారి దర్శనమిస్తున్నాయి. వచ్చి పోయే వాహనదారులకు వర్షాకాలం ప్రారంభం కాక ముందే ఇబ్బందికరంగా మారిందని చెప్పాలి. రోడ్డుపై ఉన్న గుంతలు కనిపించకపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి పూట అయితే ఈ బాధ అంత ఇంత కాదు. వర్షాలకు గుంతలుగా మారిన రోడ్లను మరమ్మతులు చేయాల్సిన సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవటం గమనార్హం. గత ప్రభుత్వ హయాంలో ఎలాగైతే ఉందో ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితులు ఉన్నాయని, ప్రజా ప్రభుత్వంలోనైనా తిప్పలు తప్పుతాయని ప్రజలు కోరుతున్నారు. కానీ అధికారుల అలసత్వంతో మారిన రోడ్ల పరిస్థితి మాత్రం మెరుగుపడకపోవటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మెయిన్ రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే మండల కేంద్రం నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్ల పరిస్థితి ఇంక చెప్పనక్కర్లేదు. ధర్పల్లి టు సీతాయిపేట వాడీ వరకు దుబ్బాక రోడ్డు, గోవింద్‌పల్లి రోడ్డు, దమ్మన్నపేట్ రోడ్డు కాంక్రీట్ తేలి ప్రయాణం ఇబ్బందిగా మారింది. గ్రామాల్లో ఇటీవల రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి నిధులు కేటాయించి సీసీ రోడ్డు పనులు చేపట్టిన మండల కేంద్రం నుంచి గ్రామాల రోడ్లు మాత్రం రాకపోకలకు ఆటంకంగా మారాయి. మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తా నుంచి ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఆస్పత్రికి వెళ్లే రోడ్డు ఇదివరకు కాంగ్రెస్ లోకల్ నాయకులు మరమ్మతులు చేయించిన అది మున్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇటీవల గుంతలు పూడ్చిన ప్రయాణీకులకు తిప్పలు తప్పడం లేదు. దమ్మన్నపేట్ చౌరస్తా ప్రధాన రోడ్డులో పనులు నిలిచిపోవటంతో రోడ్డు ఇబ్బందిగా మారింది. బైపాస్ రోడ్డు సరిగ్గా లేకపోవటంతో భారీ వాహనాలు అటువైపు నుంచి వెళ్లకపోవటంతో ధర్పల్లిలో తరచూ ట్రాఫిక్ సమస్య తీవ్రతరమవుతుంది. నిత్యం వేలాది వాహనాలు ప్రయాణించే ప్రధాన రోడ్డు, ప్రజాప్రతినిధులు ప్రయాణించే ప్రధాన రహదారులే ఇంత అధ్వానంగా మారటం చూస్తుంటే అధికారుల నిర్లక్ష్యం ఇట్టే అర్థమవుతుంది. మండల కేంద్రంలో రోడ్లపై దృష్టి సారించడం లేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో భాగంగా ప్రారంభించిన సీసీ రోడ్ల పనులు సైతం నత్తనడకన కొనసాగుతూనే ఉన్నాయని ఇకనైనా ప్రజాప్రతినిధులు మండల కేంద్రంతో పాటు గ్రామాల ప్రధాన రోడ్డు పనులకు మరమ్మతులు చేయించి రోడ్ల సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు మాత్రం ట్రాక్టర్ కేజీవిల్స్ పట్టీలు లేకుండా తిరగడంతో రోడ్లు త్వరగా చెడిపోతున్నాయని చెబుతున్న పరిస్థితి. ఏది ఏమైనా రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మండల కేంద్రానికి, గ్రామాలకు రోడ్ల మరమ్మతుల కోసం భారీగా నిధులు కేటాయించి అధికారులపై దృష్టి సారిస్తే తప్ప ఈ సమస్యకు పరిష్కారం దొరకదని ప్రజలు భావిస్తున్నారు.



## ఆషాఢమాస బోనాల సమర్పణ



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్:** నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ శివారులో గల మహాలక్ష్మి అమ్మవారికి,ఐదు చేతుల పోచమ్మలకు భక్తులు ఆదివారం రోజు ఆషాఢ మాస బోనాలను సమర్పించారు.అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూలైన్ లో బారులు తీరారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిట లాడాయి.భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.నిర్మల్ పట్టణం నుండే కాకుండా,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పట్టణ కు అంతరాయం కలగకుండా పట్టణ పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.అలాగే పట్టణంలోని పలు కాలనీల్లో గల పోచమ్మ అమ్మవార్లకు భక్తులు ఆషాఢ మాస బోనాలను సమర్పించారు.

# చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**ప్రజాపక్షం/ముత్తారం/మంథని :** మంథని మున్సిపల్ కార్యాలయం ఆవరణంలో మున్సిపల్ కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్యంరావు మాట్లాడుతూ మంథని మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు రావలసిన సబ్బులు నూనెలు చెప్పులు దుస్తులు కొన్ని సంవత్సరాలు పెండింగ్లో ఉన్నాయని అనేక సంవత్సరాలుగా ఎన్.ఎం.ఆర్ కార్మికులు చాలీచాలని వేతనాలతో పని చేస్తున్నారని వీరిని మున్సిపాలిటీ కాంటాక్ట్ కార్మికులతో సమానంగా కాంటాక్ట్ పద్ధతిలో విలీనం చేయాలని ఇంకా ఇతర సమస్యలను పరిష్కరించాలని ఈనెల 19న మంథని మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికుల వేతనాలను పెంచుతామని హామీ ఇవ్వడం జరిగిందని ఇచ్చిన హామీని అమలు చేసి మున్సిపల్ కార్మికుల కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని ఎనిమిది గంటల పని దినాలను 10 గంటల పని దినాలుగా మార్చిన జీవో నెంబర్ 252 ను ఉపసంహరించుకోవాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఈనెల 23న హైదరాబాదులోని మున్సిపల్ సిఎండి కార్యాలయం ముందు జరిగే ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్, మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సింగారపు గట్టయ్య, చిప్పకుర్తి చందు,ఎడ్లపల్లి రాజయ్య, జంపయ్య, సమ్మయ్య, భాగ్య, పోచమ్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి మిత్రుల ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/ముత్తారం :** ముత్తారం మండల కేంద్రానికి చెందిన ఇనుముల ఓదెలు ఇటీవల కాసర్ల గడ్డలో జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడి, చికిత్స పొందుతూ మరణించాడు. ఈ సంఘటనతో ఓదెలు కుటుంబం విషాదంలో మునిగిపోయింది.ఈ విషాద సమయంలో ఓదెలు మిత్రులు సంఘీభావంగా ముందుకొచ్చారు. సహచర మిత్రుడి కుటుంబానికి ఆర్థికంగా తోడుండాలనే ఉద్దేశంతో ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని కోదెలు తల్లికి అందజేశారు.ఈ కార్యక్రమంలో మిత్రులు అంజి ప్రసాద్, ప్రవీణ్, ప్రశాంత్, చిరంజీవి,అనిల్, సందీప్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులైన తల్లిదండ్రులను విస్మరిస్తే జైలు తప్పదు



**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** వయోవృద్ధులైన కన్న తల్లిదండ్రుల పోషణ, సంరక్షణ బాధ్యత పిల్లలదేనని విస్మరిస్తే శిక్షార్హులేనని జైలు శిక్ష జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హెచ్చరించారు. ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో వయోవృద్ధుల పోషణ, సంరక్షణ చట్టంపై అవగాహన సమావేశంను నిర్వహించారు.ఈ సందర్భంగా జగిత్యాల పట్టణం, మల్యాల, ధర్మపురి, గొల్లపల్లి, పెగడపల్లి, సారంగపూర్ మండలాలకు చెందిన వృద్ధ తల్లిదండ్రుల నిరాదరణ కేసుల్లో కొడుకులకు, కోడళ్లకు కౌన్సిలింగ్ నిర్వహించి పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, కోశాధికారి వి.ప్రకాశ్ రావు, ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత రెడ్డి, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావు, కే.సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి దిండిగాల విఠల్, జలజ, పద్మ, లక్ష్మి , వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలవలేని వారికి విమర్శించే స్థాయి ఎక్కడిది



**ప్రజాపక్షం/మల్లాపూర్:** కోరుట్ల నియోజకవర్గంలో మూడుసార్లు ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి కనీసం గెలువలేని స్థితిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావుకు ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావులను విమర్శించే స్థాయి నీకు ఎక్కడిదని మాజీ జెడ్పిటిసి సంది రెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని బిఆరెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్, విద్యాసాగర్ రావులను ఉద్దేశించి జువ్వాడి నర్సింగరావు మాట్లాడిన తీరును చూస్తే, ప్రజల్లో వారికి ఉన్న ఆదరణ చూసి తట్టుకోలేక మతిభ్రమించి మాట్లాడినట్లు ఉందని, మూడుసార్లు మూడో స్థానంలో నిలిచి ఓటమిపాలైన వ్యక్తిగా నర్సింగరావు గురించి మాట్లాడాలంటే సిగ్గుచేటుగా ఉందని, ఎమ్మెల్యే సంజయ్ తన డాక్టర్ వృత్తితో పాటు సమాజానికి సేవ చేయాలని సంకల్పంతో రాజకీయాలకు వచ్చారని, మీలాగా స్వార్థ ప్రయోజనాల కోసం రాజకీయాల్లోకి వచ్చి అవినీతి అక్రమాలకు పాల్పడలేదని అన్నారు. ఎమ్మెల్యే సంజయ్, విద్యాసాగర్ రావులపై విమర్శలు చేస్తే గ్రామాల్లో తిరుగనివ్వమని హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో ప్రతి ఇంటిలో ఒకరికి పెన్షన్ అందించేలా ముఖ్యమంత్రి కేసిఆర్ ఆసరా పెన్షన్ ప్రవేశపెడితే నర్సింగరావు ప్రధాన అనుచరుడిగాఉన్న ఎలాల జలపతి రెడ్డికి అదే ఇంట్లో అతని భార్యకు వేరువేరుగా రెండు పెన్షన్లు ఎలా వచ్చాయని, ఇలాంటి వాటిపై ప్రజలకు వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి చైర్మన్ కదుర్క నర్సయ్య, మాజీ వైస్ చైర్మన్ చిట్యాల లక్ష్మ ణ్, మాజీ వైస్ ఎంపిపి గౌరు నగేష్, సీనియర్ నాయకులు డీలర్ మల్లయ్య, కాటిపెల్లి ఆదిరెడ్డి, శరత్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు లింగ స్వామి గౌడ్, చింతల రమేష్, నాయకులు కొమ్ముల జీవన్, బైరి రవికుమార్, ప్రేమ్, నవాతే పుండరీగం, బిట్ల నరేష్, సతీష్, ఉన్నారు.

## బదిలీ అయిన ఆర్జీవన్ డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని ఫైనాన్స్ అండ్ ఎకౌంట్స్ డిపార్ట్మెంట్ లో డిప్యూటి ఫైనాన్స్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న శ్రీహర్ష ఆర్జీ త్రీ ఏరియా కు బదిలీ ఐన సందర్భంగా అర్జీ వన్ జి.ఎం.ఆఫీస్ ఏఐటియుసి కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా శాలువా కప్పి సన్మానిస్తూ, శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఫైనాన్స్ మేనేజర్ క్రాంతి కుమార్, ఏఐటియుసి ఆర్జీ వన్ జి.ఎం.ఆఫీస్ కార్యదర్శి కామ్రేడ్ ఇజ్జగిరి రాజు, డిపార్ట్మెంట్ నాయకులు బి.పద్మ,జి.సుజిత్ కుమార్,సీనియర్ అసిస్టెంట్ లు ఎం.మదన్, వెంకటేశ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.


## రొట్టె కిషన్ శర్మకు తెలుగు వెలుగు సాహితి నంది పురస్కారం



**ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం:** తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గాన సభ కార్యక్రమంలో తెలుగు వెలుగు సాహితి నంది పురస్కారాల కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కేశాపూర్ గ్రామానికి చెందిన బ్రహ్మశ్రీ రొట్టె కిషన్ శర్మ తెలుగు వెలుగు నంది పురస్కారాన్ని అందుకున్నారు. ఈ మేరకు రొట్టే కిషన్ శర్మ అర్చక, పురోహిత వాస్తు రంగాలలో విశిష్టమైన కృషి చేసినందుకు ఈ అవార్డును ఆ సంస్థ చైర్మన్ పాలోజు రాజ కుమార్ చేతులు మీదుగా అందుకున్నట్లు కిషన్ శర్మ బుధవారం తెలిపారు. మండలంలో ఈ అవార్డు కిషన్ శర్మకు రావడంతో గ్రామస్థులతో పాటు పలువురు ఆయనను అభినందించారు.

## హబ్సిపూర్ గ్రామ వాటర్ ట్యాంక్ దుస్థితి దేవుడికేరుక





**ప్రజాపక్షం /జగిత్యాల రూరల్ :** జగిత్యాల రూరల్ మండలంలోని హబ్సిపూర్ గ్రామంలో పేద మధ్య తరగతి జనాభా ఎక్కువ ఉండడంతో ఎక్కువ సంఖ్యలో ప్రజలు నల్లా నీటి పై ఆధారపడి తాగుతున్నవారే అధికంగా ఉన్నారు. అయితే హబ్సిపూర్ గ్రామ మంచి నీటి ట్యాంక్ దుస్థితి అధ్వానంగా ఉందని గ్రామస్తులు చెప్తున్నారు. దాదాపుగా మూడు సంవత్సరాల క్రితం నుంచి మంచి నీటి ట్యాంకు మెట్లు విరిగిపోవడంతో నిర్మాణం చేపట్టకపోవడంతో శుభ్రపరచడం లేదని గ్రామ, మండల అధికారులు అటు వైపు కన్నెత్తి చూడడం లేదని గ్రామ ప్రజలు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నీటి ట్యాంకులను సంIIనికి ఒకసారి శుభ్రం చేయాల్సి ఉండగా గత మూడు సంIIల నుంచి మెట్లు లేకపోవడంతో శుభ్రపరచలేక పురుగులు, చెత్త, చదరంతో ఉన్న నీటినే నిత్యం గ్రామ ప్రజలకు సరఫరా చేస్తున్నారని వర్షాకాలం కావడంతో శుభ్రంగా లేని ఆ ట్యాంక్ నీరు తాగడం ద్వారా డయేరియా, వాంతులు విరేచనాలు, జ్వరాలతో గ్రామ ప్రజలు అనారోగ్య బారినపడాల్సి వస్తుందని గ్రామ ప్రజలు భయబ్రాంతులకు గురైతున్నారు. ట్యాంకుకు మెట్ల నిర్మాణం చేసి శుభ్రపరించాలని లేదా గ్రామంలో మిషన్ భగీరథ నూతన వాటర్ ట్యాంక్ పనులు పూర్తి కాగా ఆ ట్యాంక్ ను ఉపయోగించాలని గ్రామ కార్యదర్శి, మండల అధికారులు ఎంపిడిఓకు గ్రామస్తులు పలుమార్లు విన్నవించిన పలితం శూన్యం. పైగా గ్రామ జీపీలో నిధులు లేవని మరమ్మతులు చేయలేమని మిషన్ భగీరథ ట్యాంకుతో నీటి సరఫరా చేయడం కష్టమని గ్రామ కార్యదర్శి, ఎంపిడిఓ చెప్తున్నారని గ్రామస్తులు తెలిపారు. ఇకనైన జగిత్యాల జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకోని హబ్సిపూర్ గ్రామ మంచి నీటి ట్యాంక్ కు మరమ్మత్తులు చేసి ట్యాంకును శుభ్రపరచాలని అలానే మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ను వినియోగంలోకి తీసుకొని వచ్చి హబ్సిపూర్ గ్రామ ప్రజలకు శుభ్రమైన మంచి నీటిని సరఫరా చేసేవిధంగా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

హబ్సిపూర్ ప్రజలు దాదాపుగా నల్లా నీళ్లు తాగుతున్నవారే ఎక్కువ ఉండడం ట్యాంక్ మెట్ల నిర్మాణం చేపట్టక శుభ్రం చేయక ఉన్న ట్యాంకు సమస్యకు పరిష్కారం చూపాలని లేదా గ్రామంలో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ ఉపయోగించాలని పలుమార్లు గ్రామ, మండల అధికారుల దృష్టికి తీసుకెళ్లగా స్పందన కరువైందని జిల్లా కలెక్టర్ చొరవ చూపి గ్రామ ప్రజలకు శుభ్రమైన మంచి నీటిని సరఫరా చేయాలి. (

**గ్రామ మాజీ ఎంపీటీసీ ముస్కు దామోదర్ రెడ్డి**

మంచి నీటి ట్యాంక్ కు మూడు సంవత్సరాల క్రితం మెట్లు విరిగిపోవడంతో నీటి ట్యాంక్ కు మెట్ల నిర్మాణం చేయడం లేదు ట్యాంకును పట్టించుకునే వారే లేరని పలువురు అధికారులకు పిర్యాదు చేసిన పట్టించుకోలేదని ఇకనైనా అధికారులు స్పందించి వాటర్ ట్యాంక్ కు మెట్ల నిర్మాణం చేసి ట్యాంకును శుభ్రపరచి హబ్సిపూర్ గ్రామ ప్రజలకు పరిశుభ్రమైన తాగు నీటిని అందించాలి. **పయ్యావుల మహేష్** హబ్సిపూర్ జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు.

## పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో పోచమ్మకు బోనం



**ప్రజాపక్షం/గొల్లపల్లి:** ఆషాఢ మాసం సందర్భంగా మండల కేంద్రం లో పద్మశాలి సంఘం ఆద్వర్యం లో వేరువేరుగా పోచమ్మకు బోనం తీసి మొక్కులు చెల్లించుకున్నారు.పద్మశాలి సంఘ భవనం వద్ద నుండి సంఘ సభ్యులు,మహిళలు, యువతీయువకులు మహిళలు బోనం నెత్తిన పెట్టుకుని డప్పు చప్పుళ్ళ మధ్య గ్రామం లోని వీధులగుండా పోచమ్మ ఆలయానికి తరలివెళ్ళి ఆలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారికి నైవేద్యం సమర్పించి గొర్రె పిల్లను బలి ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు. అందరిని చల్లంగా చూడాలని సంఘ సభ్యులు,మహిళలు కోరుకున్నారు.ఈ కార్యక్రమం లో పద్మశాలి సంఘం అధ్యక్షుడు చౌటపెల్లి తిరుపతి,ప్రధాన కార్యదర్శి అందే లక్ష్మ ణ్,ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్,గౌరవ అధ్యక్షులు గాజెంగి సత్తయ్య, సలహదారు గూడూరి రాజన్న,సంఘ సభ్యులు,మహిళలు,యువతీ,యువకులు పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటుతాం

**ప్రజాపక్షం/ఖానాపూర్ :** కాంగ్రెస్ ప్రభుత్వం బీసి రిజర్వేషన్లపై కేబినెట్ లో ఆమోదం తెలిపిన సందర్బంగా సీఎం రేవంత్‌రెడ్డికి,ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణ రావుకి,ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ లకు పట్టణంలో ఆదివారం పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లను ప్రకటించిన నేపథ్యంలో,సీఎం రేవంత్ రెడ్డికి బీసీ సామాజిక వర్గం వ్యక్తం చేస్తూ పాలాభిషేకం నిర్వహించామని,బీసీల సంక్షేమానికి,అభివృద్ధికి ఉపయోగపడే,దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్ల అంశంపై కేబినెట్ ఆమోదంతో నిర్ణయం తీసుకోవడం వల్ల రాష్ట్రంలో బిసిలకు పెద్ద పీట వేసారని,



ఈ రిజర్వేషన్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల సత్తా చాటుతామని,రిజర్వేషన్ వలన అధిక మొత్తంలో బీసీ సామాజిక వర్గానికి అధిక మొత్తంలో ఉపయోగం ఉంటుందని,ఈ బిసి సాదా సాధికారత దిశ గా అన్ని రంగాలలో ముందుకు వెళ్లే విధంగా ఉంటుందని,బీసీల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే దిశగా రాష్ట్ర ప్రభుత్వం రిజర్వేషన్ పై క్యాబినెట్లో ఆమోదం తెలపడం జరిగిందని,రాబోవు చట్టసభల్లో,అదేవిధంగా స్థానిక ఎన్నికల్లో బీసీల ప్రాముఖ్యత పెరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మజిద్,మాజీ మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం,వైస్ చైర్మన్ కావాలి సంతోష్,పార్టీ జనరల్ సెక్రెటరీ షబ్బీర్ పాషా,పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మైనార్టీ మండల పట్టణ అధ్యక్షుడు సలీమ్ ఖాన్,షౌకత్ పాషా,నాయకులు శ్యామ్ మోహన్ రావ్,జన్నారపు శంకర్,మణిచరణ్,తార,కంటం రవి,మిర్జా బేగ్,శేషాద్రి,కొండ నారాయణ,సజ్జు,షారు,లాండేరి రమేష్, గొర్రె గంగధర్,తదితరులు పాల్గొన్నారు.

# సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలి







**ప్రజాపక్షం / కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలో సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు తమ నివాసం నుంచి బోనం ఎత్తుకుని సర్సిల్క్ లోని మహంకాళి అమ్మవారి మందిరానికి వెళ్లి తొలి బోనం సమర్పించారు. దీంతో కాగజ్‌నగర్‌లో బోనాల ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. ఈ సందర్భంగా ఎంఎల్ఏ హరీష్ బాబు మాట్లాడుతూ అమ్మవారి కృపతో సిర్పూర్ నియోజకవర్గ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. బోనాల ఉత్సవ కమిటీ అధ్యక్షులు తుమ్మ రమేష్ సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబును, కాగజ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ రాజేందర్‌ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యురాలు పాల్వాయి రాజ్యలక్ష్మి, ఎస్‌పిఎం జిఎం రమేష్ రావు, సిర్పూర్ అసెంబ్లీ కన్వీనర్ గొల్లపల్లి వీరభద్ర చారి, జిల్లా కోశాధికారి అరుణ్ లోయ, మాజీ కౌన్సిలర్ దెబ్బటి రూప, మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీదేవి, మాజీ ఎంపిపి కొప్పుల శంకర్, ఎస్‌సి మోర్చా పట్టణ అధ్యక్షులు చిప్పకుర్తి శ్రీనివాస్, రమేష్, అర్జున్, కొండ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



**కాగజ్‌నగర్ :** కాగజ్‌నగర్ పట్టణంలోని సర్సిల్క్ కాలనీలో ఉన్నశ్రీమహంకాళిఆలయంలో ఆదివారం మహంకాళి బోనాలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా సిర్పూర్ మాజీ ఎంఎల్ఏ కోనేరు కోనప్ప తమ నివాసం నుంచి కుటుంబ సభ్యులు, నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో కలిసి డప్పుల సవ్వడి మధ్య బోనాన్ని ఊరేగింపుగా ఆలయానికి తీసుకెళ్లి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా కోనేరు రమాదేవి అమ్మవారికి మొక్కులు చెల్లించుకోగా, కోనేరు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కోనేరు వంశీ, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, రుక్మిణి దంపతులు అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయ కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికారు. అదేవిధంగా, మహంకాళి అమ్మవారికి బోనాల కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేష్ మల్లికా దంపతులు, ఎంఎల్సీ దండె విఠల్, తెలుగుదేశం పార్టీ సిర్పూర్ నియోజకవర్గం ఇంచార్జ్, టిడిపి ఆదిలాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు గుళ్ళపల్లి ఆనంద్ బోనాలు, పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి ఆశీస్సులు అందుకున్నారు.

**మందమర్రి :** మందమర్రి మార్కెట్‌లోని టి నగర్ కాలనీవాసులు ఆషాఢ మాసం బోనాలను అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆదివారం కాలనీ మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు. ముందుగా, అమ్మవారి శిలా రూపానికి అభిషేకం నిర్వహించి, పూలు, పండ్లతో అలంకరించి పూజలు చేశారు. కాలనీ మహిళలు భక్తి శ్రద్ధలతో బోనాలను సమర్పించారు. గత 40 సంవత్సరాలుగా ఆషాఢ మాసంలో అమ్మవారికి పూజలు చేస్తున్నామని కాలనీ వాసులు తెలిపారు. కాలనీ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో సరిత, లక్ష్మి, సుజాత, శ్రీలక్ష్మి, బీరం రవి, వెంకటే



శ్వర్లు, నవీన్, సంతోష్, శ్రీనివాస్, మనోజ్ తదితర కాలనీవాసులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్ :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఆషాఢ మాసం సందర్భంగా బోనాల పండుగను ప్రజలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు కాలనీలకు చెందిన భక్తులు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం రాజంపేట కాలనీ ప్రజలు సామూహికంగా పోచమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. ప్రతి సంవత్సరం కాలనీ నుంచి బోనాలతో వెళ్లి అమ్మవారికి మొక్కులు చెల్లించడం ఆనవాయితీగా కొనసాగుతుందని వారు తెలిపారు. పాడి పంటలు అభివృద్ధి చెంది, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.



**నిర్మల్ టౌన్ :** నిర్మల్ పట్టణంలోని బంగల్‌పేట్ శివారులో గల మహాలక్ష్మి అమ్మవారికి,ఐదు చేతుల పోచ



మ్మలకు భక్తులు ఆదివారం రోజు ఆషాడ మాస బోనాలను సమర్పించారు.అమ్మవారిని దర్శించుకోవడానికి భక్తులు క్యూలైన్ లో బారులు తీరారు.అమ్మవారిని దర్శించుకోవడానికి వేలాది సంఖ్యలో తరలి రావడంతో ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడాయి.భక్తులకు ఇబ్బంది కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు.నిర్మల్ పట్టణం నుండే కాకుండా,చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పట్టణ కు అంతరాయం కలగకుండా పట్టణ



పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు.అలాగే పట్టణంలోని పలు కాలనీల్లో గల పోచమ్మ అమ్మవార్లకు భక్తులు ఆషాడ మాస బోనాలను సమర్పించారు.

**నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలో మహా పోచమ్మ అమ్మవారిని దర్శించుకోవడం జరిగిందని ఆషాడ మాసం బోనాల సాంస్కృతి సాంప్రదాయాలు స్త్రీ శక్తి ప్రతీక మహిళల బోనాలను (అన్నం బెల్లం,పసుపు కుంకుమలతో అలంకరించినకుండ) తలపై ఎత్తుకొని అమ్మవారికి సమర్పిస్తారు.ఇది గౌరవాన్ని సాంస్కృతి సాంప్రదాయాలను చాటుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆడేల్లి మహాపోచమ్మ ఆలయాన్ని కూడా దర్శించుకోవడం జరిగిందని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ తన మిత్ర బృందంతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ఈ పూజా కార్యక్రమంలో పోడెల్లి చిన్నయ్య మాజీ కౌన్సిలర్ పొడెల్లి గణేష్ వెన్నెల చిన్నయ్య బండారి ప్రకాష్ లు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బోధన్:** బోధన్ నియోజకవర్గంలోని సాలూ ర మండలంలో ఆదివారం బోనాల పండగ వేడుకలు ఘనంగా జరిగాయి. సాలూర మండల కేంద్రంలో మహిళలు బోనాలతో ఉరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు దుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి బోనాలను సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. వర్షాలు సంవృద్ధిగా కురిసి,పాడి పంటలు బాగా పండాలని వేడుకుంటూ ప్రతి ఏటా ఈ బోనాల పండుగను నిర్వహిస్తామని గ్రామ పెద్దలు తెలిపారు. మండల నాయకులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



## ఆన్‌లైన్ మోసాలకు అత్యాశే కారణం

### మందమర్రి ఎస్ఐ రాజశేఖర్ పటేల్



**ప్రజాపక్షం / మందమర్రి :** సైబర్ నేరాలు పెరిగిపోతున్నాయని, అందుకు ప్రధాన కారణం డబ్బుపై అత్యాశ కారణం అని, ఇటీవల ప్రజలు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన లేకపోవడం వల్ల పెద్ద ఎత్తున ప్రజలు నష్టపోతున్నారని మందమర్రి పట్టణ ఎస్ఐ రాజశేఖర్ పటేల్ అన్నారు. ఆదివారం స్తానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ మోసగాళ్లు డిజిటల్ అరెస్ట్ పేరిట ప్రజలను భయపెట్టి ఎమోషనల్ బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అటువంటి వాటికి భయపడకుండా వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని, ముఖ్యంగా యువత ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌ల వైపు చూడకూడదని, అదృష్ట పరీక్షలు చేయాలని ప్రయత్నించడం చివరకు అనర్థాలకు దారితీస్తుందని తెలిపారు. ఎస్‌బిఐ రైతు బంధు పేరుతో కొన్ని ఎపికె ఫైళ్లను వాట్సప్, టెలిగ్రామ్, ఇతర సోషల్ నెట్‌వర్క్‌లలో పంపిస్తున్నారని, అలాంటి లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయవద్దని, అవి మాల్‌వేర్ ద్వారా ఫోన్‌ను హ్యాక్ చేసే ప్రమాదం ఉందని. దాని వల్ల గోప్యమైన సమాచారం మొత్తం మోసగాళ్ల చేతిలో పడే అవకాశం ఉంటుందన్నారు. ప్రజలందరూ పూర్తి అవగాహనతో వ్యవహరించాలని, ఫేక్ కాల్స్, అనుమానాస్పద లింకులు వస్తే వాటిని పట్టించుకోకుండా పోలీసులకు తెలియజేయాలని కోరారు.

## ఉరుసు ఉత్సవాల పోస్టర్ విడుదల



**ప్రజాపక్షం / కాగజ్ నగర్ :** కాగజ్ నగర్ పట్టణంలో జూలై 20న ఉరుసు ఉత్సవాలు జరుపనున్నట్లు హజ్రత్ తాజుద్దీన్ బాబా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. ఆదివారం తాజ్ నగర్‌లో ఉత్సవాలకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా హజ్రత్ బాబా తాజుద్దీన్ ఫౌండేషన్ అధ్యక్షులు మొహమ్మద్ జావేద్ మల్లాస్ మాట్లాడుతూ పట్టణ ప్రజల సహకారంతో ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. జూలై 20న ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా అదే రోజు మధ్యాహ్నం 5 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. తాజ్ నగర్ నుండి ప్రారంభమయ్యే ఈ ర్యాలీ, లారీ చౌరస్తా మీదుగా తిరిగి తాజ్ నగర్ కాలనీలో ముగుస్తుందని ఫౌండేషన్ కార్యదర్శి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/ ఆసిఫాబాద్ :** ఆపదలో ఉన్న ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా ఇస్తుందని ఆసిఫాబాద్ ఎంఎల్ఏ కోవ లక్ష్మి తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఎంఎల్ఏ క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్‌ఎఫ్ కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ, అనారోగ్యం, ప్రమాదాలు, ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు సిఎంఆర్‌ఎఫ్ ఉపయుక్తంగా ఉంటుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో సహాయం అందేలా చూస్తున్నామని తెలిపారు. నియోజకవర్గ ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణి

ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మండలంలోని వివిధ గ్రామాల లబ్దిదారులకు చెందిన సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం బిజెపి నాయకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిర్పూర్ ఎంఎల్ఎ డాక్టర్ పాల్వాయి హరీష్‌బాబు ఆదేశాల మేరకు ఆయా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు మంజూరైన సిఎంఆర్ఎఫ్ చెక్కులను వారి ఇంటికి వెళ్లి అందజేసినట్లు తెలిపారు. ఈ క్యాక్రమంలో కాగజ్‌నగర్ మండల బిజెపి అధ్యక్షుడు పుల్ల అశోక్, భట్టుపల్లి గ్రామ మాజీ ఎంపిటిసి పిర్పింగుల తిరుపతి, నాయకులు గురిజాల మొండి, రావుల నరేష్, విశాల్, ఆయా గ్రామాల బిజెపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ట్రాన్స్‌జెండర్లకు ఉపాధి పునరావాస పథకం

ప్రజాపక్షం / నస్పూర్ : జిల్లాలోని నిరుద్యోగులైన ట్రాన్స్ జెండర్లకు ఉపాధి పునరావాస పథకం అమలు చేయడం జరుగుతుందని జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇందు కొరకు అర్హులైన ట్రాన్స్ జెండర్ ల నుండి ఆన్ లైన్ లో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. వివిధ రంగాల్లో నైపుణ్య శిక్షణలో భాగంగా డ్రైవింగ్, ఫొటో, వీడియోగ్రఫీ, బ్యూటీషియన్, జ్యూట్బ్యాగ్ టైలరింగ్, లాజిస్టిక్ రంగాలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి, అర్హత గల ట్రాన్స్ జెండర్లు వెబ్ సైట్లో ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని, వివరాలకు 040 24559050 నంబర్ లో సంప్రదించాలని తెలిపారు.

### దివ్యాంగులకు ఉపాధి పునరావాస పథకం

దివ్యాంగులు ఆర్థిక స్వాలంబన పొందడం ద్వారా సాధారణ జీవనం గడపడానికి వ్యవసాయ, అనుబంధ పరిశ్రమలు, సేవ, వ్యాపారములను స్థాపించుకొని జీవనోపాధి పొందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం దివ్యాంగులు ఉపాధి, పునరావాస పథకం అమలు చేస్తుందని జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం క్రింద బ్యాంకు లింకేజి లేకుండా నేరుగా 50 వేల రూపాయలు, 2025–26 ఆర్థిక సంవత్సరమునకు 25 యూనిట్ల ద్వారా 50 వేల రూపాయలతో పాటు బ్యాంకు లింకేజి లోన్ 1 లక్ష రూపాయలు, 2లక్షల రూపాయలు, 3 లక్షల రూపాయల రుణాలు మొత్తం 28 యూనిట్లు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. 2025 26 సంవత్సరమునకు లబ్దిదారుల ఎంపిక ఆన్లైన్ ద్వారా జరుగుతుందని, అర్హులైన దివ్యాంగులు ఈ పథకం కింద లబ్ది పొందడానికి ఆన్ లైన్ లో వెబ్ సైట్ ద్వారా ఈ నెల 14వ తేదీ నుండి 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అభ్యర్థులకు కనీస దివ్యంగత్వం 40 శాతం పైన ఉండాలని, 21 నుండి 55 సంవత్సరాల వయస్సు లోబడి ఉండాలని, ఆదాయ పరిమితి 1 లక్ష 50 వేల రూపాయలు గ్రామీణ ప్రాంతాలలో, 2 లక్షల రూపాయలు పట్టణ ప్రాంతాలలో ఉండాలని, గత 5 సంవత్సరాలలో ఈ పథకం కింద లబ్ది పొందకుండా ఉండాలని, కుటుంబాన్ని యూనిట్ గా తీసుకుంటారని, సాంకేతిక పరిపక్వత కలిగి ఉన్న దివ్యాంగులకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తు సమయంలో సదరం సర్టిఫికేట్, ఆదార్ కార్డు, ఇటీవల పొందిన ఆదాయ ధృవీకరణ పత్రం, నివాస ధృవీకరణ పత్రం, వయస్సు నిర్ధారణ పత్రం, కుల ధృవీకరణ పత్రం, విద్యార్హతలు, పాస్ పోర్ట్ సైజు ఫోటో జత పరచవలసి ఉంటుందని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మంత్రుల పర్యటన వేళ.. కాంగ్రెస్ నేతలు బిఆర్ఎస్‌లో చేరిక



ప్రజాపక్షం /మంచిర్యాల ప్రతినిధి : మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలో రాష్ట్ర మంత్రుల పర్యటన జరుగుతున్న సమయంలోనే, అదే మండలం తాళ్లపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్‌లో చేరడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీని వీడి ప్రతిపక్ష బిఆర్ఎస్‌లో చేరడం, అదీ మంత్రులు పర్యటిస్తున్న రోజే జరగడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమవుతోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన తీరు బాగోలేదని పేర్కొంటూ తాళ్లపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ఎండి నజీర్, ఆయన మిత్రబృందం ఎండి నూషాత్ ఖాన్, సిహెచ్. రాజలింగం, కె. ఆర్. పోచయ్య, ఎస్‌కె. కరీం బిఆర్ఎస్‌లో చేరారు. ఆదివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాజీ ఎంఎల్ఎ నడిపెల్లి దివాకర్ రావు నివాసంలో వారిని బిఆర్ఎస్‌లోకి సాదరంగా ఆహ్వానించారు. మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు, బిఆర్ఎస్ నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మంత్రులు దండేపల్లి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలతో పర్యటిస్తున్న రోజునే స్థానికంగా కాంగ్రెస్ నేతలు పార్టీని వీడి బిఆర్ఎస్‌లో చేరడం అధికార పార్టీకి ఇబ్బందికర పరిణామంగా మారింది. ఇది స్థానిక రాజకీయాలపైఎలాంటిప్రభావంచూపుతుందోవేచి చూడాలి.

# పత్తి పంట ధ్వంసంపై రైతుల నిరసన



ప్రజాపక్షం / బెల్లంపల్లి : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం ఉద్రిక్తత చోటు చేసుకుంది. బెల్లంపల్లి ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం ఎదుట నెన్నెల మండలానికి చెందిన పత్తి రైతులు కాసిపాక రాజు, గంగారామ్‌లు పెట్రోల్ పోసుకొని, పురుగు మందుల డబ్బాలతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న తాళ్ల గురిజాల ఎస్ఐ రమేష్ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్నారు. అనంతరం, విషయం తెలుసుకున్న బెల్లంపల్లి ఎంఎల్ఎ గడ్డం వినోద్ అక్కడకు వెళ్లి బాధితులతో మాట్లాడారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్న ఎంఎల్ఎ తమకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా బాధిత రైతులు మాట్లాడుతూ, నెన్నెల మండలానికి చెందిన తాము గత 20 సంవత్సరాలుగా సర్వే నంబర్లు 671, 672లలో తమ పట్టా భూముల్లో దాదాపు 40 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నామని వివరించారు. అయితే, ఈ నెల 11వ తేదీ శుక్రవారం కుషనపల్లి అటవీ రేంజ్ అధికారి దయాకర్, డిప్యూటీ రేంజ్ అధికారి లక్ష్మీ నారాయణ, బీట్ అధికారులు తొంగల గోపి, మహేష్‌లు వచ్చి తమ భూమిని అటవీ భూమిగా పేర్కొంటూ 20 ఎకరాల్లో వేసిన పత్తి పంటను ధ్వంసం చేశారని వాపోయారు. దీనివల్ల లక్షలాది రూపాయల నష్టం వాటిల్లిందని తెలిపారు. దళితులైన తమపై అటవీ అధికారులు దౌర్జన్యం చేశారని, బాధ్యులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని కోరారు.

## ఎంఆర్‌పిఎస్ మండల నూతన కార్యవర్గం ఎన్నిక



ప్రజాపక్షం / కాసిపేట : కాసిపేట మండల ఎంఆర్‌పిఎస్ నూతన కమిటీని ఆదివారం మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ భవనంలో ఎన్నుకున్నారు. మండల ఇంచార్జ్ జిలకర శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. ఎన్నికల్లో మండల కన్వీనర్‌గా గొడిసెల శ్రీకాంత్, కో కన్వీనర్‌గా కాంపెల్లి వెంకటేష్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం వారికి నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎంఆర్‌పిఎస్ ఇంఛార్జ్ శంకర్, సీనియర్ నాయకులు లంక లక్ష్మణ్, దాసరి రాజయ్య, గుడిసెల బాపులు మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా వర్గీకరణను సాధించుకున్నాం అని గుర్తు చేశారు. జాతి అభివృద్ధి కోసం, హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. నూతనంగా ఎన్నికైన కమిటీతో పాటు, ఎంఆర్‌పిఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ ఎంఆర్‌పిఎస్ బలోపేతానికి కృషి చేయాలని వారు పేర్కొన్నారు. అనంతరం ఎన్నికైన కన్వీనర్లకు నియామక పత్రాలను అందించి, శాలువాతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన మండల ఇన్‌ఛార్జి జిలకర శంకర్, సీనియర్ నేత లంక లక్ష్మణ్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు లంక లక్ష్మణ్, దాసరి రాజయ్య, గొడిసెల బాపు, దాసరి శంకర్, గొడిసెల బాలయ్య, బుగ్గ రాజం, సురేందర్, చొప్పదండి కిషన్, దాసరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈస్గాం శివాలయం ఆవరణలో వన మహోత్సవం

ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ : కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం శివమల్లన్న ఆలయ ఆవరణలో ఆదివారం వనమహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్, సభ్యులు, అర్చకులు, సిబ్బంది, భక్తులు ఆలయ ఆవరణలో వివిధ రకాల 110 మొక్కలు నాటినట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్త తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ సూచనల మేరకు ఆలయ లోపల, వెలుపల మొక్కలు నాటడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## శివమల్లన్న ఆలయంలో శాకంబరి ఉత్సవం

ప్రజాపక్షం/ కాగజ్‌నగర్ రూరల్ : ఆషాడ మాస ఉత్సవములను పురస్కరించుకుని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం ఈస్గాంలో గ్రామంలో కొలువైన శివ మల్లన్న స్వామి దేవాలయంలో అమ్మవార్లకు శాకాంబరి ఉత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఉపాలయంలలో వేంచేసి ఉన్న శ్రీ మహాకాళి మాత, శ్రీ శీతలమాత, గర్భాలయంలో ఉన్న శ్రీ పార్వతి దేవి మాతలకు శాకాంబరి ఉత్సవాన్ని పురస్కరించుకుని ముగ్గురు అమ్మవార్లకు ప్రత్యేక అభిషేకం, అనంతరం వివిధ రకాల పండ్లు , కూరగాయలతో అలంకరణ, అర్చన, నివేదన సమర్పణ, హారతి, మంత్రపుష్పం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి గర్రెపల్లి వేణుగోపాల్ గుప్తా, దేవాలయ ఉత్సవ కమిటీ చైర్మన్, సభ్యులు, వేద పండితులు, అర్చకులు, సిబ్బంది, కాగజ్‌నగర్ పట్టణ, ఇస్గాం గ్రామ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధారి ఖిల్లా మైసమ్మ తల్లిని సన్నిధిలో వివేక్ వెంకటస్వామి

ప్రజాపక్షం / రామకృష్ణాపూర్ : మందమర్రి మండలం బొక్కలగుట్ట గ్రామ పంచాయతీ పరిధిలో గాంధారి ఖిల్లా మైసమ్మ జాతర నిర్వహించారు. ఈ జాతరలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి ఆదివారం పాల్గొని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.ఆదివాసి నాయక్ పోడ్ సేవా సంఘం, పరిరక్షణ సంఘం సభ్యులు మంత్రిని సన్మానించి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. నాయక్ పోడ్ వంశస్థులు మాట్లాడుతూ ఆదివాసీల ఆరాధ్యదైవమైన మైసమ్మ తల్లికి ప్రతి ఏటా ఆషాఢ మాసంలో జాతర నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయానికి ప్రభుత్వం నుండి నిధులు మంజూరు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. జాతర ప్రాంతంలో విద్యుత్ సదుపాయం లేక భక్తులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అటవీ శాఖ అధికారులు విద్యుత్ ఏర్పాటుకు సహకరించాలని విన్నవించారు. బొక్కలగుట్ట నివాసి బలికొండ కిషన్ మాట్లాడుతూ గాంధారి మైసమ్మ జాతరలో వచ్చే నిధులు పక్కదారి పడుతున్నాయని ఆరోపించారు. మైసమ్మను ప్రజల సౌకర్యార్థం మంచిర్యాల, చంద్రపూర్ హైవే వద్ద ప్రతిష్టించినప్పటి నుండి ఇతర ప్రాంతాల వారు కమిటీలో ఉండి ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారని చెప్పారు. భక్తులకు కనీస సౌకర్యాలు కల్పించకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. ప్రతి సంవత్సరం జాతరలో పదిహేను లక్షల రూపాయల వరకు ఆదాయం వస్తుందని, ప్రస్తుతం రెండు లక్షల రూపాయల పైబడిన నిధులు వస్తున్నాయని చెప్పారు. ఆలయాన్ని ఎండోమెంట్‌లో చేర్చి కమిటీలో ఆదివాసులకు, బొక్కలగుట్ట, పులిమడుగు, క్యాతనపల్లి ప్రాంతాల వారికి ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఈ జాతరలో ఆదివాసి వంశస్థులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటనలో వివేక్ వెంకటస్వామి గైర్హాజరుపై చర్చ

### ఎంఎల్ఎ ప్రేమ్ సాగర్ రావుతో విభేదాలే కారణమా?

ప్రజాపక్షం / మంచిర్యాల ప్రతినిధి : మంచిర్యాల జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల కోసం డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క, జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ వంటి కీలక మంత్రులు హాజరైనప్పటికీ, జిల్లా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మంచిర్యాల నియోజకవర్గ పరిధిలో జరిగిన అధికారిక కార్యక్రమానికి గైర్హాజరు కావడం చర్చనీయాంశంగా మారింది. స్థానిక ఎంఎల్ఎ ప్రేమ్ సాగర్ రావుకు మంత్రి వివేక్ వెంకటస్వామికి మధ్య నెలకొన్న విభేదాలే ఈ గైర్హాజరుకు ప్రధాన కారణమని పలువురు చర్చించుకుంటున్నారు. ఇటీవల ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల నియోజకవర్గానికి 'నేనే మంత్రి, నేనే రాజును' అంటూ చేసిన వ్యాఖ్యలు ఈ విభేదాలకు మరింత ఆజ్యం పోశాయని రాజకీయ వర్గాల్లో గుసగుసలు వినిపిస్తున్నాయి. మంత్రులు హాజరైన ఈ అధికారిక కార్యక్రమాలకు జిల్లా మంత్రి అయిన వివేక్ వెంకటస్వామి దుమ్మా కొట్టడం స్థానికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. ఇది వారిద్దరి మధ్య రాజకీయ ఉద్రిక్తతలను స్పష్టం చేస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రాష్ట్ర స్థాయి నాయకులు జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు స్థానిక మంత్రులు పాల్గొనడం సాధారణం ఈ నేపథ్యంలో వివేక్ వెంకటస్వామి గైర్హాజరుపై వివిధ రకాల ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

# మోర్తాడ్ మండల కేంద్రంలో కొనసాగుతున్న రైల్వే వంతెన పనులు

**ప్రజాపక్షం/మోర్తాడ్‌:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండల కేంద్రంలో గల రైల్వే వంతెన గత నాలుగైదు సంవత్సరాల క్రితం అధిక వర్షాలు పడటంతో గ్రామంలోని అతిపెద్ద చెరువు అయిన ముసలమ్మ చెరువు, అలాగే గ్రామంలోని కుంటలు, అధిక వర్షపాతానికి నిండి అలుగులు పారడం వల్ల చెరువు కుంటల నుంచి వచ్చిన నీరు మొండి వాగు గుండా ప్రవహిస్తుంది. ఆ మొండి వాగు నీటి ప్రవాహానికి రైల్వే వంతెన గత నాలుగైదు సంవత్సరాల క్రితం వంతెన కొట్టుకపోయింది. దీంతో స్థానిక ప్రజలు, ఎంటిబిఎఫ్ నాయకుడు మూన్ నివాసి మాల, గత నాలుగైదు సంవత్సరాల నుంచి ఎన్నోసార్లు హైదరాబాద్‌లోని రైల్వే అధికారులకు, నాయకులకు, మోర్తాడ్‌లోని రైల్వే వంతెన నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. ఎట్టకేలకు ప్రభుత్వం స్పందించి ఇక్కడ రైల్వే వంతెన నిర్మించడం కొరకు 90లక్షల రూపాయాలు మంజూరు చేయడంతో రైల్వే అధికారులు మొండి వాగులో పైపులు వేసి రైల్వే వంతెన నిర్మించడం పనులు ప్రారంభించారు. ప్రస్తుతం రైల్వే వంతెన పనులు కొనసాగడంతో ఇక్కడికి పరిసరా గ్రామాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఇక్కడ వర్షాలు లేనందున వంతెన నిర్మాణ పనులు వేగవంతం చేస్తే పనులు తొందరగా పూర్తి అవుతాయని ప్రజాభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ రైల్వే వంతెన తెగిపోయి రైల్వే స్టేషన్‌కు రైల్వే ప్రయాణికులు వెళ్లేందుకు ఎంతో ఇబ్బందులకు గురవుతున్నారు. ఇక్కడ రైల్వే వంతెన త్వరలో పూర్తి చేసి ఇక్కడ స్టేషన్‌లో ప్రయాణికులకు కావాల్సిన ఏర్పాట్లు చేసి ఇక్కడ రైల్వే స్టేషన్ నుంచి ముంబాయి లాంటి సుధీర ప్రాంతాలకు ప్రజలు ప్రయాణించేందుకు సౌకర్యం కలుగచేయాలని ఎంటిబిఎఫ్ నాయకుడు మూన్ నివాసి మాల అన్నారు. ఏది ఏమైన ఇక్కడ రైల్వే వంతెన నిర్మించడానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి రైల్వే వంతెన నిర్మించడం పట్ల ఇక్కడ ప్రాంత ప్రజలు, ప్రభుత్వానికి నాయకులకు రైల్వే అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



## నందిపేట్‌లో మురికి గుంతల పూడ్చివేత

**ప్రజాపక్షం / నందిపేట్ :** నందిపేట్ మండల కేంద్రంలో ఎక్కడైతే మురికి గుంతలు ఉన్నాయో వాటిని కంకర డస్ట్ వేసి పూడ్చివేశామని ప్రత్యేక అధికారి, గ్రామ కార్యదర్శి తెలిపారు. స్తానిక ఐలమ్మ విగ్రహం వద్ద, బస్టాండ్ సమీపంలో ఇతర ప్రాంతాలలో మురికి గుంతలు పూడ్చివేశారు. ఇందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## అమ్మ ఆశీర్వాదం అందరిపై ఉండాలి

### సర్వసమాజ్ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే యెండల లక్ష్మినారాయణ

**ప్రజాపక్షం / నిజామాబాద్ అర్బన్ :** ఆషాఢ మాసంలో ప్రజలందరు సుఖ సౌఖ్యాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని రైతులు మంచి పంటలు పండించి దిగుబడి రావాలని అమ్మ ఆశీర్వాదం అందరిపై ఉండాలని, సర్వసమాజ్ అధ్యక్షులు యెండల లక్ష్మినారాయణ అన్నారు. ఆదివారం ఖిల్లా రఘునాథ ఆలయం వద్ద ఊర పండుగ దేవతా ప్రతిమలను ఊరేగింపు కార్యక్రమంలో సర్వసమాజ్ ఆధ్వర్యంలో ఊరపండుగ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిది స్వామియాదవ్, మాజీ నగర అధ్యక్షులు యెండల సుధాకర్, బిజెపి నాయకులు ఆది నరేందర్, శ్రీనివాస్ శర్మ, నారాయణ యాదవ్, రవికుమార్, పటేల్ ప్రసాద్, చైతన్య కులకర్ణి, మల్లేశ్ గౌడ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడపల్లిలో బంజారా సేవ సంఘం మండల కమిటి ఎన్నిక

**ప్రజాపక్షం/ఎడపల్లిః** నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలంలో ఆల్ ఇండియా బంజారా సేవ సంఘం మండల నూతన కమిటీని ఎంపిక చేశారు. వడ్డేపల్లి గ్రామంలోని బంగదాంబ మాత సేవలాల్ మహారాజ్ ఆలయంలో జరిగిన ఈ ఎన్నికలను జిల్లా పర్యవేక్షకుడు తారాచంద్, మండల ఎన్నికల అధికారి మున్ని నాయక్ పర్యవేక్షించారు. మండల గౌరవ అధ్యక్షునిగా బీమ్లా నాయక్, అధ్యక్షుడిగా మేఘావత్ గంగాధర్, సెక్రెటరిగా పి.శ్రీనివాస్, కోశాధికారిగా పి.గణేష్, ఉపాధ్యక్షులుగా ఇంద్రవత్ బాలు, మేఘవత్ రవిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మండల ఎన్నికల అధికారి మున్య నాయక్ మాట్లాడుతూ.. ఎడపల్లి మండలంలోని వివిధ గ్రామాల బంజారా సభ్యులతో విస్తృతంగా సంప్రదించి ఈ ఎన్నికలు నిర్వహించినట్లు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మెగావత్ గంగాధర్ మాట్లాడారు.

## బుద్ధుని బోధనలు మానవాళికి ఆదర్శం



**ప్రజాపక్షం/తానూర్ :** బుద్ధుని బోధనలు ప్రపంచ మానవాళికి ఆదర్శనీయమని భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షుడు పవార్ సూర్యకాంత్,రమేష్ బాబు,పేర్కొన్నారు.మండల కేంద్రంలోని బుద్ధ విహార్‌లో ఆదివారం భారీతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో వర్షవాస్ కార్యక్రమంను ఘనంగా నిర్వహించారు. ముందుగా గౌతమ్ బుద్ధుని,అంబేద్కర్ చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా భారతీయ బుద్ధ మహాసభ మండల అధ్యక్షుడు పవార్ సూర్యకాంత్,రమేష్ బాబు,మాట్లాడుతూ..బుద్ధుడి బోధనలు ప్రతి ఒక్కరూ అనుసరించి శాంతి మార్గంలో ప్రయాణించాలన్నారు.యువత చెడు వ్యాసనాలకు దూరంగా ఉంటూ మహనీయులను ఆదర్శంగా తీసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అబ్బారావ్,ప్రకాష్,సంజయ్,పండిత్,భారతీయ బౌద్ధ మహాసభ సభ్యులు,బౌద్ధ ఉపాసకులు,ఉపాసికులుఉన్నారు.

## తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి నిందితులను శిక్షించాలి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కార్యాలయంపై జరిగిన దాడిని బీసీ సంక్షేమ సంఘం తీవ్రంగా ఖండించింది.దాడికి పాల్పడిన దుండగులను వెంటనే అరెస్టు చేసి శిక్షించాలని డిమాండ్ చేసింది. నిర్మల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ ఆదివారం ఒక ప్రకటనలో ఈ దాడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.బీసీల హక్కుల కోసం నిస్వార్థంగా పోరాడుతున్న తీన్మార్ మల్లన్నపై,అతని కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని చంద్రశేఖర్ తెలిపారు.దీనిని యావత్ బీసీ సమాజంపై జరిగిన దాడిగా పరిగణిస్తున్నామన్నారు. ఈ దాడి వెనుక ఉన్న సూత్రధారులను,పాత్రధారులను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం వెంటనే ఈ ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని,తీర్మార్ మల్లన్నకు తగిన భద్రత కల్పించాలని ఆయన కోరారు.ప్రజాస్వామ్యంలో భౌతిక దాడులకు తావులేదని చంద్రశేఖర్ స్పష్టం చేశారు.బీసీలపై ఈ దాడులు ఇలాగే కొనసాగితే భవిష్యత్ పరినామాలకు వారే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.వ్యక్తుల పట్ల భిన్నాభిప్రాయాలు ఉంటే వాటిని ఖండించడానికి వివిధ మాధ్యమాలు ఉన్నాయని,భౌతిక దాడులకు పాల్పడితే సహించేది లేదని ఆయన అన్నారు.

## ఊర పండుగ.. ఊరంతా వేడుకలే

**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :** ప్రతియేటా ఆషాడమాసం చివరలో నిర్వహించే ఊరపండగను నగరంలో సర్వసమాజ్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. నగరంలో ఎక్కడ చూసినా పెద్ద ఎత్తున జనం జాతరను తలపించేలా రోడ్లపై కిక్కిరిసి కనిపించారు. పోలీసులు ఊర పండగను ఆటంకాలు లేకుండా సజావుగా జరిపించేందుకు పోలీసులు విస్తృత బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ ప్రధాన వీధుల్లో ఎలాంటి అవాంఛీనయ సంఘటనలకు జరగకుండా పోలీసు బలగాలను మోహరించారు. ఊర పండగ కోసం మామిడి కలపతో కొత్తగా తయారుచేసిన 12 దేవతా మూర్తుల ప్రతిమలను సర్వసమాజ్ ఆధ్వర్యంలో ఖిల్లా రఘునాథ ఆలయం వద్ద తేలు మైసమ్మ గద్దె వద్ద ఉంచారు. అక్కడ గ్రామదేవతా ప్రతిమలను పసుపు, కుంకుమలు జల్లి పుష్పమాలతో విశేషంగా అలంకరించి ఉంచారు. తేలు గద్దె వద్ద దేవ ప్రతిమలకు భక్తితో పూజాధికాలు నిర్వహించారు. ఊర పండగ జరిగే పండగ కోసం ముడుపు కట్టి ఆనవాయితీ ప్రకారం బాసర పుణ్యక్షేత్రంలోని గోదావరి నది నుండి పవిత్ర జలాలను తీసుకొచ్చి ఖిల్లా ప్రాంతంలో కొలువుంచిన గ్రామదేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు నగరంలో జరిగిన ఊర పండగ సందర్భంగా రాజకీయ నాయకులు అధికారులు భారీగా దేవతా మూర్తులను దర్శించుకున్నారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారిని వేణు, రత్నాకర్, యెండల లక్ష్మీనారాయన, స్వామియాదవ్, ప్రవీన్ దర్శించుకుని ఆశీర్వాదాలు పొందారు. ఊరేగింపులో కోళ్లను ఎగురవేసిన భక్తులతో సందడిగా మారింది. మొక్కుగా సమర్పించే కోళ్లను కోసి గాల్లోకి ఎగురవేశారు. వీధుల్లో కూడళ్ల వద్ద పూజలు చేసి దేవతలకు మేకలను, కోళ్లను బలిచ్చారు. వర్షాలు విస్తృతంగా కురవాలని నగర ప్రజలకు ఎలాంటి అరిష్టాలు, అనారోగ్యాలు బారిన పడకుండా అమ్మవారిని కాపాడాలని కోరుతూ 12 గ్రామ దేవతలకు ఒకేరోజు పూజలు జరిపి ఊర పండగ నిర్వహించడం దశాబ్ధాల కాలం నుండిఆనవాయితీగాకొనసాగుతోంది. దేవతా మూర్తుల ఊరేగింపులో ప్రత్యేక అలంకరణలతో కొరడా ఝులిపిస్తూ నాలుక తెరుస్తూ భయం గొలిపేలా ఊగిపోతున్న పోతరాజుల విన్యాసాలు శివసత్తుల పూనకాలు ఊరేగింపులో నగరవాసులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఊరేగింపు జరిగేటప్పుడు రోడ్డుపై భక్తజనం కూర్చుని ఉండగా వారిపై నుండి తొట్లెలు తీసుకెళ్లటం సంప్రదాయంగా కొనసాగుతోంది. దీని కోసం పెద్ద ఎత్తున రోడ్లపై కూర్చున్నారు. తొట్లెలు జనాలపై నుండి వెళితే గ్రామదేవతల ఆశీర్వాదం తమకు దక్కినట్లుగా జనం విశ్వసిస్తారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**ప్రజాపక్షం/తానూర్ :** మండల కేంద్రానికి చెందిన ధర్మోడ్ గంగాధర్ కు ఆదివారం మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును స్వయంగా లబ్ధిదారుని నివాసానికి వెళ్లి 60 వేల చెక్కును అయన అందజేశారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు పెన్నిధిలా మారిందని మాజీ ఎమ్మెల్యే విట్టల్‌ర రెడ్డి అన్నారు.అనారోగ్యంతో ప్రైవేట్ ఆస్పత్రిలో చేరి వేల..రూపాయలు ఖర్చు చేసుకొని ఆర్థిక ఇబ్బందులు ఉన్న పేదలకు సీఎం సహాయనిధి కొండంత అండనిస్తుందని,మాజీ ఎమ్మెల్యే విట్టల్‌రెడ్డి వివరించారు.ఆర్థిక సాయం అందుకున్న లబ్ధిదారుల కుటుంబీకులు,సీఎం రేవంత్‌రెడ్డికి,నిర్మల్ జిల్లా ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,మాజీ ఎమ్మెల్యే విట్టల రెడ్డికు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాజన్న,మాజీ జడ్పీటీసీ ఉత్తం బాలేరావ్,మాజీ ఆత్మ చైర్మన్ పోతారెడ్డి,మాజీ సర్పంచ్ అబ్దుల్ ఘని,బైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ మౌలాఖాన్,అబ్దుల్ కరీం,తదితరులు పాల్గొన్నారు.

## 500మందికి వైద్య పరీక్షలు




**ప్రజాపక్షం/బైంసా :** కుబీర్ మండలంలోని పార్డి(బి) గ్రామంలో రాజరాజేశ్వరి టెంపుల్‌లో బైంసా డాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రామారావు పటేల్ ఉచిత శిబిరాన్ని ప్రారంభించారు.అధ్యక్షుడు డాక్టర్ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ చెడు అలవాట్లను,మత్తు మందును దూరంగా ఉండాలని చెప్పడం జరిగింది డాక్టర్ కాశీనాథ్ పరిసర శుభ్రత పాటించి రోగాలను రాకుండా చూసుకోవాలని చాలా జాగ్రత్త తీసుకోవాలని చెప్పడం జరిగింది.సెక్రెటరీ డాక్టర్ కుమార్ యాదవ్ రోగులపైన అహోగాన,బీపీ,షుగర్ మందులను వేసుకోవాల్సిందని దాని వల్ల జరిగే ప్రమాదాలను తెలియజేయడం జరిగింది.చిన్న పిల్లల డాక్టర్లు చక్రధర్ పిల్లలను సరైన ట్రీట్మెంట్,పోషక ఆహార పదార్థాలు,ఇలా ఆరోగ్యానికి కాపాడుకోవాలని అవగాహన ఇవ్వడం జరిగింది. బైంసా డాక్టర్‌లు నాగేష్, ముత్తం రెడ్డి,వనజ, ప్రీతం, మహిపాల్, రామకృష్ణగౌడ్, సందీప్ జాదవ్ పాల్గొనడం జరిగింది. కొత్తూరు శంకర్,ప్రవీణ్ కార్యక్రమానికి విజయవంతం చేయడం వారికి అదరూ అభినందించడం జరిగింది.500పైగా రోగులను పరీక్షించి మందులు ఇచ్చారు.

## నూతన కార్యవర్గం ఎన్నిక

**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవోస్ భవన్‌లో జరిగిన యాదవ ఉద్యోగ ఉపాధ్యేయ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎన్నికైన సభ్యులు..అధ్యక్షుడిగా బక్కి భాస్కర్(విశ్రాంత ఉపాధ్యాయులు),ప్రధాన కార్యదర్శిగా ఎం.లక్ష్మిపతి,ఆర్థిక కార్యదర్శిగా మంచాల నరసయ్య నూతన అధ్యక్షుడు బక్కి భాస్కర్ మాట్లాడారు.

# 16న అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ

## సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** జూలై 16 న అమరుల స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ నర్సంపేట డివిజన్ కార్యదర్శి అడ్డూరి రాజు అన్నారు. నర్సంపేట పట్టణంలో పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 16న రాయల చంద్రశేఖర్ మొదటి వర్ధంతి సందర్భంగా ఇల్లందు పట్టణంలో స్మారక స్థూపాల ఆవిష్కరణ సభను జయప్రదం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఇల్లందు ఏజెన్సీ ప్రాంత ప్రజల కోసం, వారి హక్కుల కోసం, కూడు,గూడు, నీడ,భూమి కావాలని విప్లవ మార్గంలో ప్రయాణించే క్రమంలో పోలీసు నిర్బంధాలు, జైలు జీవితం, రౌడీ మూకల దాడులు ఎదుర్కొంటూ కష్టాలు, కన్నీళ్లు, కడగండ్లను భరించి ప్రజా అభివృద్ధి కోసం ఆనాడు సాయుధ మార్గాన్ని ఎంచుకొని పీడిత ప్రజలను చైతన్యవంతం చేశారు. నోరులేని ఆదివాసీలు, దళితులు ఇతర పేద వర్గాలు దోపిడికి గురవుతుంటే వారికి ప్రశ్నించడం నేర్పించారన్నారు. భూమిలేని పేదలకు భూమి పంచారని, కూలి రేట్లు, తునికాకు రేట్లు, అధిక ధరల నియంత్రణ కోసం పోరాడారు, వడ్డీ నాగుల వ్యాపారస్తుల నడ్డి విరిచారన్నారు. ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు సింగరపోయిన కట్టన్న, టియూసిఐ జిల్లా నాయకులు బానోత్ జవహర్ లాల్, పివైఎల్ డివిజన్ నాయకులు మనోహర్ చారి, శేఖర్, రాజేందర్, రవి, కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్ఏ సిల్క్ పట్టు పరిశ్రమ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** హైదరాబాద్ రోడ్డులో గల ఆర్ఏ సిల్క్ పరిశ్రమలో పట్టు పురుగుల నుండి వచ్చే వ్యర్థాలను హైదరాబాద్ రోడ్డులోని ఖాళీ స్థలంలో పారబోయడం వల్ల వాటి నుంబి వచ్చే దుర్గంధంతో హైవే రోడ్డు నిర్మాణ పనుల కార్మికులకు, ఆప్రంతంలో నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ కార్మికులకు గత రెండు రోజులుగా దుర్గంధం వెదజల్లుతూ ఊపిరాడక అనారోగ్యాల బారిన పడుతున్నారని ఆర్ఏ సిల్క్ యజమాన్యంపై చర్యలు తీసుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి సుంచు విజేందర్ డిమాండ్ చేశారు. ఆదివారం హైదరాబాద్ రోడ్డులోని ఖాళీ స్థలంలో పట్టు పురుగుల వ్యర్థాలను పారబోసిన ప్రాంతాన్ని వారు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతతతూ ఇప్పటికైనా యాజమాన్యం దుర్గంధం రాకుండా చర్యలు తీసుకోవాలని లేదంటే సీఐటీయూ ఆధ్వర్యంలో ఉద్యమిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కమిటి సభ్యులు ప్రశాంత్, నాయకులు మల్లేష్‌రాజ్, ఉదయ్, నరసింహ, అనిల్, ఇమ్రాన్, కిరణ్, మధు, ప్రదీప్, రాజు, సందీప్, రాము, భాస్కర్, శ్రీకాంత్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# కట్ట మైసమ్మకు బోనాలు



**ప్రజాపక్షం/వరంగల్ :**వరంగల్ నగరం లోని 32వ డివిజన్ లో భగత్ నగర్ ఏరియాలో కట్ట మైసమ్మ బోనాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో దేవాదాయ శాఖ మంత్రి ఆధ్వర్యంలో బోనాల పండుగ భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. అదే విధంగా డివిజన్లో అనేక ప్రాంతాల్లో మైసమ్మ పోచమ్మ బోనాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# మొద్దు సదానందం మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** ఎంసిపిఐ(యు) సీనియర్ నాయకుడు మొద్దు సదానందం మృతి ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐ(యూ) రాష్ట్ర కార్యదర్శి గాదెగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్‌లు అన్నారు. నర్సంపేట పట్టణంలోని సంజయ్ గాంధీనగర్ కు చెందిన ఎంసిపిఐ(యు) డివిజన్ నాయకుడు మొద్దు సదానందం ఆదివారం మృతిచెందడంతో వారు ఆయన మృత దేహంపై ఎర్రని వస్త్రం కప్పి, పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సదానందం సుదీర్ఘ కాలం ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారని, పేద ప్రజలను సమీకరించి భూ పోరాటాలు నడపడంలో కీలక పాత్ర పోషించారని, తన వ్యక్తిగత జీవితంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రజల కోసం పరితపించాడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు నాగేల్లి కొమురయ్య, కన్నం వెంకన్న, వంగాల రాగసుధ, కొత్తకొండ రాజమౌళి, ఎండి మాషూక్, కర్నే సాంబయ్య, ఎడ్ల ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విజయానికి గ్రామస్థాయిలో కార్యాచరణ చేపట్టాలి

**ప్రజాపక్షం/జనగామ ప్రతినిధి:** బీఆర్ఎస్ విజయానికి గ్రామస్థాయిలో కార్యచరణ చేపట్టాలని క్లస్టర్ ఇంచార్జిలు, పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, పట్టణ జనరల్ సెక్రటరీ నర్సింహులు, నాయకులు శ్రీనివాస్, నవీన్ అన్నారు. ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గానుగుపహాడ్ గ్రామంలో వారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జిలు మాట్లాడుతూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని, ఎన్నికల వ్యూహాలపై దిశా నిర్దేశం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ జెండా ఎగరేయాలన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఐలయ్య, శ్రీనివాస్, బాలస్వామి, పాషా, సిద్దులు, శంకర్ నాయక్, చంద్రారెడ్డి, రాములు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన ధర్పల్లి ప్రదాన రోడ్డు

**ప్రజాపక్షం/ నిజామాబాద్ ప్రతినిధి :**అది నిత్యం వేలాది వాహనాలతో రద్దీగా ఉండే మూడు మండలాలకు వెళ్లే ప్రధాన రహదారి. చిన్నవర్షాలకు చిత్తడిగా మారడంతో రోడ్డు గుండా ప్రయాణించాలంటే వాహనదారులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. పెద్దమ్మ ఆలయం దగ్గరలో పెట్రోల్ బంక్ ముందు శ్రీకృష్ణ ఇంటేరియల్ వద్ద గుంతలమయంగా మారటంతో ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అవస్థలు పడుతున్నారు. నీరు నిలవటంతో ఎక్కడ గుంత ఉందో తెలియక ఏ వైపు నుంచి వెళ్లాలో అర్థం కాక ప్రయాణం ప్రమాదంగా మారింది. ధర్పల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారులు పెద్ద పెద్ద గుంతలతో ప్రమాదకరంగా మారి దర్శనమిస్తున్నాయి. వచ్చి పోయే వాహనదారులకు వర్షాకాలం ప్రారంభం కాక ముందే ఇబ్బందికరంగా మారిందని చెప్పాలి. రోడ్డుపై ఉన్న గుంతలు కనిపించకపోవటంతో ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. రాత్రి పూట అయితే ఈ బాధ అంత ఇంత కాదు. వర్షాలకు గుంతలుగా మారిన రోడ్లను మరమ్మతులు చేయాల్సిన సంబంధిత అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడకపోవటం గమనార్హం. గత ప్రభుత్వ హయాంలో ఎలాగైతే ఉందో ఇప్పుడు కూడా అలాంటి పరిస్థితులు ఉన్నాయని, ప్రజా ప్రభుత్వంలోనైనా తిప్పలు తప్పుతాయని ప్రజలు కోరుతున్నారు. కానీ అధికారుల అలసత్వంతో మారిన రోడ్ల పరిస్థితి మాత్రం మెరుగుపడకపోవటంతో ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మెయిన్ రోడ్డు పరిస్థితి ఇలా ఉంటే మండల కేంద్రం నుంచి గ్రామాలకు వెళ్లే రోడ్ల పరిస్థితి ఇంక చెప్పనక్కర్లేదు. ధర్పల్లి టు సీతాయిపేట వాడీ వరకు దుబ్బాక రోడ్డు, గోవింద్‌పల్లి రోడ్డు, దమ్మన్నపేట్ రోడ్డు కాంక్రీట్ తేలి ప్రయాణం ఇబ్బందిగా మారింది. గ్రామాల్లో ఇటీవల రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి నిధులు కేటాయించి సీసీ రోడ్డు పనులు చేపట్టిన మండల కేంద్రం నుంచి గ్రామాల రోడ్లు మాత్రం రాకపోకలకు ఆటంకంగా మారాయి.

మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తా నుంచి ఎంఆర్ఓ, ఎంపీడీఓ, ఆస్పత్రికి వెళ్లే రోడ్డు ఇదివరకు కాంగ్రెస్ లోకల్ నాయకులు మరమ్మతులు చేయించిన అది మున్నాళ్ల ముచ్చటగానే మిగిలింది. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఇటీవల గుంతలు పూడ్చిన ప్రయాణీకులకు తిప్పలు తప్పడం లేదు. దమ్మన్నపేట్ చౌరస్తా ప్రధాన రోడ్డులో పనులు నిలిచిపోవటంతో రోడ్డు ఇబ్బందిగా మారింది. బైపాస్ రోడ్డు సరిగ్గా లేకపోవటంతో భారీ వాహనాలు అటువైపు నుంచి వెళ్లకపోవటంతో ధర్పల్లిలో తరచూ ట్రాఫిక్ సమస్య తీవ్రతరమవుతుంది.

# అనారోగ్యంతో మాజీ జెడ్పిటిసి చాడ సరిత మృతి

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండల తొలిమాజీ జడ్పిటిసి చాడ సరిత గతకొంతకాలంగా హైదరాబాద్‌లోని ఓహాస్పిటల్ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందగా తనస్వగృహామైన మల్లికుదుర్ల గ్రామానికి తరలించగా తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పోరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎంఎల్‌ఏ డా,టి రాజయ్య,హనుమకొండ మాజీ జడ్పి చైర్మన్ డా,సుధీర్‌కుమార్, వేలేరు మండల బిఆర్ఎస్ పార్టీనాయకులు కాయిత మాధవరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ వేలేరు మండలంఇచార్జ్ ఇట్టబోయిన భూపతిరాజు, మాజీజడ్పిటిసి వెకటేశ్వర్లు, మాజీకోఆప్షన్ సభ్యుడు జాని,సీనియర్ నాయకుడు మల్కిరెడ్డి రాజేశ్వర్‌రెడ్డి,వేలేరు గ్రామమాజీఉపసర్పంచ్ ఎండి సద్దాంహుస్సేన్ తదితరులు సరిత బౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి సంతాపం వ్యక్తం చేశారు.

# మీసేవ కేంద్రం ఆపరేటర్లకు కౌన్సెలింగ్

## హనుమకొండ సిఐ మచ్చ శివకుమార్



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** హనుమకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మీ సేవ కేంద్రాల ఆపరేటర్లను అందరిని పిలిపించి హనుమకొండ పోలీస్ సిఐ మచ్చ శికుమార్ కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సరైన ధ్రువపత్రాలు లేకుండా ఎవరైనా ధరఖాస్తు చేస్తే వారికి సర్టిఫికెట్ జారీ చేయకూడదని, ఎవరైనా అక్రమంగా కావాలని నకిలీ సర్టిఫికెట్లు జారీ చేస్తే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటారని తెలియజేశారు. ఈ సందర్భంగా హనుమకొండ పోలీస్ ఎస్ఐలు సతీష్, కిషోర్, పరశురాం,మీ సేవ కేంద్రాలను తనిఖీ చేయడం జరిగింది.

# రక్తహీనత వ్యాధిగ్రస్తులకు పెన్షన్ ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)



జాతీయ నేత దళిత రత్న అవార్డు గ్రహీత నెమలి నర్సయ్యమాదిగ అన్నారు.ఈ సందర్భంగా ఆ కుటుంబాన్ని పరామర్శించిన నెమలి నర్సయ్య మాదిగ మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాలలో ఉన్నటువంటి వికలాంగులకు పెన్షన్ హెచ్చింపు పోరాటం చేసి నేడు నాలుగువేల రూపాయలు పొందుతూన్న వికలాంగులకు పెన్షన్ హెచ్చింపుపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేయాలని కోరారు. వికలాంగుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మీద వికలాంగులతో యుద్ధానికి సిద్ధం చేస్తున్న వికలాంగుల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ ఆవేదన అనుసరించి నేడు నల్లకుంట గ్రామంలో అత్యంత పేదరికంలో కడు వడ్రంగి కుటుంబంలో జన్మించిన ప్రేమ్ సాగర్ కుటుంబాన్ని పరామర్శించడం జరిగిందని తెలిపారు. ఆ కుటుంబానికి ముఖ్యమంత్రి సహాయ నిధి తో పాటు, ప్రతి నెల పెన్షన్ అందించే విధంగా ఆ కుటుంబానికి అండగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే నెల ఆగస్టు మాసంలో జరగబోవు రక్తహీనత కండరాల క్షిణత,వ్యాధిగస్థులకు లకు పెన్షన్ తో. వికలాంగులకు పెన్షన్ హెచ్చింపు పై జరగబోవు యుద్ధంలో తెలంగాణ లో అన్ని వర్గాల మహాజన బిడ్డలైన పేదలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్,మహాజన సోషలిస్ట్ పార్టీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు కడపాక శ్యామ్ మాదిగ తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు మునిగాల రాజు గౌడ్, విశ్వకర్మ (వడ్రంగి) హక్కుల పోరాట నాయకులు వెలిశోజు శ్రీరామ్, రమణాచారి, నమిండ్ల కుమారస్వామి వడ్రంగి హక్కుల పోరాట మహిళ విభాగ నాయకురాలు లతక్క, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.